నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
బుధవారం | 17 డిసెంబర్ 2025
పేజీలు 8





# చిన్న రాయుడికే పగ్గాలు

## -రాజంపేట పార్లమెంటు టీడీపీ అధ్యక్షులుగా సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులుగా సుగవాసి ప్రసాద్ బాబును నియమిస్తూ తెలుగుదేశం పార్టీ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు.స్వర్గీయ మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ రాయుడు తనయుడు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాష్ట్ర టిడిపి కార్యదర్శిగా పనిచేసి పార్లమెంట్ అధ్యక్షులుగా ప్రసాద్‌బాబు నియామకం అయ్యారు. సుదీర్ఘకాలంగా పార్టీలో కొనసాగుతూ మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. సామాజిక సమీకరణ పద్ధతిని ఈ పదవి లభించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈయన సోదరుడు బాలసుబ్రమణ్యం 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీకి పోటీచేసి ఓడిపోయారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్

మిగతా 2లో



# టిడిపి వైపు జంప్ జిలానిలా చూపు

- -వ్యక్తిగత ప్రయోజనాల కోసం మద్దతు
- -ఆస్తులు కాపాడుకునేందుకు నాయకులకు ఎర
- -కాసుల కక్కుర్తి లొంగుతున్న సార,,
- -జోరుగా కొనుగోలు పాలిటిక్స్





**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** సొంత ఇంట్లో పక్కింటి వారి పెత్తనం ఎక్కువైతే ఆ కుటుంబం ఎలా రోడ్డున పడుతుందో అలాగే అన్నమయ్య జిల్లాలలో చాలా నియోజకవర్గాలలో ఆయా నియోజకవర్గంలో ఉండే నాయకుల పెత్తనం కంటే ఆ నియోజకవర్గాలతో సంబంధం లేని నాయకుల పెత్తనాలు ఎక్కువ అవ్వడంతో తెలుగు తమ్ముళ్లు గందరగోళ పరిస్థితుల్లో వెళ్తున్నట్లు సమాచారం. ఎందుకంటే కుటుంబంలో మనస్పర్ధలు ఉన్నట్టే పార్టీలో కూడా మనస్పర్ధలు నాయకుల మధ్య గిల్లికజ్జాలు ఉండడం సహజం. అయితే కొందరు నాయకులు గిల్లికజ్జాలను పరిష్కరించుకోకుండా

గతంలో కార్యకర్తల్లో ఎన్ని ఇబ్బందులు అయినా పెట్టనీ, ఆయా నియోజకవర్గాలలో టిడిపి నాయకులపై కార్యకర్తలపై ఎంత జులుం అయినా చేయని, ఆఖరికి నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు కార్యకర్తలు బద్ధ శత్రువుగా చేసే నాయకులను కొందరు నాయకులు తమకు నియోజకవర్గం తో సంబంధం లేకపోయినా, అధిష్టానం వద్ద తమకు ఉన్న పలుకుబడిని ఉపయోగించి తమ స్వలాభం కోసం వైసీపీలో లాభపడ్డ వారిని టిడిపిలోకి తెచ్చి వారికి ఎటువంటి నష్టం కలగకుండా చేసేందుకు బాగానే అమ్ముడుపోతున్నారని జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

అనేక నియోజకవర్గాల్లో వైసిపి లో బాగా సంపాదించుకొని ఆ సంపాదనలో ఎంతో కొంత కొందరు

మిగతా 2లో

# ఊటుకూరులో భారీ చోరీ

## - 20 తులాల బంగారు దొంగలించిన దుండగులు

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్:** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో భారీ చోరీ జరిగింది. ఈ చోరీలో సుమారు 20 తులాల బంగారు నగలు చోరీ కాపడ్డాయి. వివరాల్లోకెళ్తే రాజంపేట మండలం పివిజి పల్లి గ్రామంలో లక్కాకుల శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను సోమవారం దైవదర్శన నిమిత్తం తిరుమలకు భార్య, కుమారుడుతో కలిసి బయలుదేరారు. ఈయన కుమార్తె తిరుపతిలో

మిగతా 2లో



సూర్య



# ఊటుకూరులో భారీ చోరీ



(మొదటి పేజీ తరువాయి) చదువుకుంటూ ఉండగా లక్కాకుల శ్రీనివాస్ తల్లి పని నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్ళింది. ఇదే అదనగా గమనించిన దుండగులు సోమవారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి ప్రధాన ద్వారం తలుపులు పగలగొట్టి ఇంటిలోకి చొరబడి దొంగతనాన్ని పాల్పడ్డారు. ఉదయం గ్రామస్తులు ఆ ఇంటి వైపు వెళుతుండగా ద్వారం తెరిచి ఉండడాన్ని, ద్వారాలు పగలగొట్టి ఉండడానికి , అలాగే ఇంట్లో వస్తువులు చిందరవందరగా ఉండడాన్ని గమనించి హుటాహుటిన లక్కాకుల శ్రీనివాస్‌కు మరియు రాజంపేట మన్నూరు సిఐ జె .ప్రసాద్ బాబుకి సమాచారం అందించారు. వెంటనే రాజంపేట మన్నూరు సిఐ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి ఇంటి యజమానులతో మాట్లాడి ఎంత చోరీ కాబడింది అన్న వివరాలు సేకరించారు . ఇంటిలోని సుమారు 20 తులాల బంగారు నగలు చోరీ కావడంతో క్లూస్ టీంకు సమాచారం అందించి ఇంటిని పరిశీలించి వేలిముద్రలు ఇతరత్రా క్లూస్ లో సేకరించారు. కాయ కష్టం చేసుకుని పిల్లల చదువు కోసం, కూతురి పెళ్లి కోసం దాచిపెట్టుకున్న బంగారు నగలు దొండగలు కొల్లగొట్టడంతో లక్కాకుల శ్రీనివాస్ లబోదిబోమంటూ బాధపడుతున్నాడు. ఇదిలా ఉండగా అదే ఇంటికి ఎదురుగా ఉన్న మరో ఇంట్లో కి దొంగలు చొరబడి దొంగతనానికి ప్రయత్నించారు . కాగా ఆ ఇంటిలో ఎలాంటి నగలు నగదు లేకపోవడంతో వస్తువులు చిందరవందరగా చేసి వెళ్లిపోయారు. ఈ సంఘటనలపై రాజంపేట మనోజ్ సీఐ జయప్రసాద్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడపలోనే కొనసాగించాలి

**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో ఆదివారం ఉదయం ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు రాయచోటి మాకొద్దు కడప మాకు ముద్దు అంటూ రిలే నిరాహార దీక్ష వేదిక వద్ద నినాదాలు చేశారు ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు కాడే శ్రీనివాసులు నాయుడు, కోత్తమద్ది వెంకటసుబ్బయ్య( కేవీ), కాడే చెంచయ్య నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, ఏకుల రాజేశ్వర్ రెడ్డి, , బాలినేని సుబ్బరాయుడు, ఎర్ర నాగు శ్రీనివాసులు, సల్ల పుల్లయ్య, కృష్ణారెడ్డి, పద్మ స్వీట్ బేకరీ సెల్వం, సర్దార్, లోకేష్ నాయుడు, ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వ్యక్తులు వారు మాట్లాడుతూ ఒకప్పుడు సిద్ధవటం మండలం జిల్లా కేంద్రంగా ఉన్నదని సిద్ధవటంలో ఉన్న జిల్లా కేంద్రాన్ని కడపకు తరలించడం జరిగింది అప్పటినుండి సిద్ధవటం మండలానికి కడపకు అవినాభావ సంబంధాలు ఉండేవి ఇప్పటివరకు సిద్ధవటం మండలం కడప జిల్లాలోనే ఉండేది ఇటీవల సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడానికి గత నెలలో గెజట్ నోటిఫికేషన్ రావడంతో మా మండలం నుండి అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లాలంటే మాకు దాదాపు 100 కిలోమీటర్లు ఉంటుందని కావున రాయచోటికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడతామని మా సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని వారు తెలిపారు అలాగే ఆంధ్ర భద్రాచలం గా పిలవబడే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి కళ్యాణం ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుగుతాయిని ఎప్పటినుండో ఈ రెండు మండలాలు కడప జిల్లాలో ఉండేటివి అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వందలాదిమంది సంఘీభావం తెలిపారు.

# మురికినీటి కాలువలపై మూతలు అమార్చండి ..

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో గత రెండేళ్ల క్రితం మసీదు వీధి, సాలె వీధి, సిద్ధారెడ్డిగారిపల్లిలలో మురికినీటి కాలువలు నిర్మించారు.అయితే ఆ కాలవలకు మూతలు వేయకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కాలువల్లో ప్రవహించే మురుగునీటి వాసన భరించలేక ప్రజలు మూసుకొని పోవాల్సి వస్తోంది. ఈ మధ్యకాలంలో పలువురు ఈ మురికి నీటి కాలువలో పడి గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటనలు ఉన్నాయి. గత మూడుమాసాల క్రితం స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి, అప్పటి ఎంపీడీవో థామస్ రాజా లు మూతలు వేయడానికి ఇచ్చిన ఆదేశాలు ఫలించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మూతలు వేయకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎంత అయినా ఉంది.

# ఏరులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు, తంబళ్లపల్లె మండలాల సరిహద్దులోని చౌడసముద్రం సమీపంలో ఉన్న ఏరుకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఈ ఏరు భారీ వర్షాల సమయంలో సుమారు ఆరుఅడుగుల లోతు నీటి ప్రవాహం వెళుతుంది.ఈ నీటి ప్రవాహం వలన ఈ రహదారులో రాకపోకలు నిలిచిపోతాయి. విధిలేని పరిస్థితుల్లో పలువురు వాహనాలలో ఏరు దాటడానికి ప్రయత్నించి ప్రమాదాలకు గురయ్యారు. తంబళ్లపల్లె మండలానికి చెందిన గంగిరెడ్డిపల్లి, దిగువపాలెం పంచాయతీలకు చెందిన సుమారు 10 గ్రామాలు ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు జరుగుతాయి. భారీ వర్షం కురిసి ఏరు నీటి ఉధృతి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.







# చిన్న రాయుడు కే పగ్గాలు

(మొదటి పేజీ తరువాయి)పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రసాదు బాబు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలో నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి పనిచేస్తామన్నారు.తన పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రసాద్ బాబుకు పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమం కావడంతో జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన కార్యాలయానికి వచ్చి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి భాను సంచాలు పే లుస్తూ సంబరాలు చేసుకున్నారు.





# చిన్నపిల్లల మీద జరిగే లైంగిక దాడుల మీద శిక్షణ కార్యక్రమం

**-ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ అరుణజ్యోతి ఆధ్వర్యంలో**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న రిమ్స్ మానసిక వైద్యురాలు. శ్రీవాణి. ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్. నరసింహ రాజు**

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** చిన్నపిల్లల మీద జరిగే లైంగికదాడులమీద శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో రిమ్స్ జి జి హెచ్ మానసిక ఆరోగ్య వైద్యశాల నుండి వచ్చిన డాక్టర్ .శ్రీవాణి మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లలపట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండి తరచూ వాళ్ళతో మాట్లాడుతూ వారియొక్క సమస్యలు తెలుసుకొని వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని,వారి మీద ఏదైనా లైంగిక వేధింపులు జరిగితే ధైర్యంగా ఎదుర్కొని ఆ విషయం తల్లిదండ్రులకు తెలియజేసె విధంగా పిల్లల పెంపకం ఉండాలని తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు మాట్లాడుతూ పిల్లల మీద లైంగిక వేధింపులు జరిగితే 1098 కి పిర్యాదు చెయ్యాలని అలాగే పోక్సో చట్టం గురించి, శక్తి యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. చిన్నపిల్లల మనస్తత్వవేత్త %ఖ%.రత్నమాల మాట్లాడుతూ పిల్లల మనస్తత్వం ఎలా ఉంటుంది,అందుకు అనుగుణంగా పెద్దలు ఎలా నడుచుకోవాలో



సవివరంగా తెలియజేశారు. ఇందులో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ ఎన్ వెంకసుబ్బమ్మ , సూపర్ వైజర్ జి.భాస్కర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సిహెచ్ఓ లు, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి వైపు జంప్ జిలానిలా చూపు

(మొదటి పేజీ తరువాయి)నాయకులకు ఆశ చూపి అప్పుడు లాభపడ్డవారు ఇప్పుడు నష్టపోకుండా అధికారి పార్టీలోకి తీసుకొచ్చేలా చకచకా పావులు కదుపుతున్నారు. ఎందుకంటే టిడిపిలో ఉన్న కొందరు నాయకులకు పార్టీ కంటే, నాయకులు కార్యకర్తలు కంటే వైసీపీలో గతంలో పనిచేసి ప్రస్తుతం ఎటువంటి పనులు జరగక ఇబ్బంది పెడుతున్న నాయకుల కు అండగా ఉండటమే లక్ష్యంగా టిడిపి లో ఉంటూ అండదండలు అందిస్తున్నారనీ తెలుగు తమ్ముళ్లు కోడైకొస్తున్నారు.

## వైసిపి వారికే సలాం

వైసిపి నాయకులకే సలాం కొడుతూ అధికారుల దగ్గర కూడా వారికే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని తెలుగు తమ్ముళ్లు గగ్గోలు పెడుతున్నారు. అయితే పాపం వారికి తెలియని విషయం ఏమిటంటే వైసిపి వారికి పనులు చేయమని చెప్తున్నది చాలావరకు తెలుగుదేశం నాయకులే అని లోగుట్టు సమాచారం. ఎందుకంటే అన్నమయ్య జిల్లా పరిధిలో అనేకమంది కరుడుగట్టిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఉన్నారు. మరి కొంతమంది వ్యాపార అనుబంధాలు, పాత పరిచయాలో, లేక భవిష్యత్తులో వారికి ఉండే ఆలోచనలో, లేక వైసిపి వారి నుండి వచ్చే ఆదాయమో, లేక బంధు వర్గమో ఒకటేమిటి కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్లు అధికారుల వద్ద కూడా వైసిపి వారీ అనే జరుగుతుందని తమకు మాత్రం ఎటువంటి పనులు జరగడం లేదని తెలుగు తమ్ముళ్లు అనేక నియోజకవర్గాలలో ఆవేదన చెందుతున్నారు.

## సైడ్ ట్రాక్

తెలుగుదేశం అధిష్టానానికి ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు సమాచారం ఇస్తూ కొందరు నాయకులు వైసీపీలో ఉన్న నాయకులందరూ టిడిపిలోకి తెచ్చేందుకు ఒక సైడ్ ట్రాక్ ని నడిపిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. లోకల్ ఇన్చార్జిలకు సమాచారం లేకుండా, ఆ ప్రాంతాల నాయకులకు సమాచారం లేకుండా కేవలం ఉన్నత స్థాయిలోనే ఆయన పుడింగు పోటుగాడు అంటూ తమకు నచ్చిన విధంగా నియోజకవర్గాలలో పరిస్థితులను పట్టించుకోకుండా వైసిపి లో కొందరి నాయకులకు రెడ్ కార్పెట్ వేస్తే భవిష్యత్తులో టిడిపికి రెడ్ సిగ్నల్ పడే అవకాశం ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ పరిస్థితులను అర్థం చేసుకొని అక్కడి నాయకులు కార్యకర్తలు అనుమతితో పార్టీకి ఉపయోగపడే వారిని, గతంలో కార్యకర్తలు నాయకులకు జోలికి రాని వారిని పార్టీలో చేర్చుకుంటే మంచిది కానీ, అవకాశవాదులను గతంలో పార్టీపై ఇష్టారాజ్యంగా వ్యవహరించిన వారిని,దోచుకున్న దాన్ని దాచుకోవడానికి వచ్చే వారిని ప్రోత్సహిస్తే మాత్రం తెలుగుదేశానికి అండదండగా ఉన్న అనేకమంది నాయకులు కార్యకర్తలు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. మరి పక్కింటి పుల్లగూర చూడాలనుకుంటున్నాను నాయకులు ఇప్పటికైనా వేలు పెట్టడం మానేస్తే కనీసం కార్యకర్తలకైనా మేలు చేసిన వారు అవుతారని పలువురు తెలుగు తమ్ముళ్లు తెలియజేస్తున్నారు.

## సబ్సిడీ పశువుల దాన పంపిణీ



**వీరబల్లి, మేజన్ న్యూస్:** పశుపోషకులకు 50 శాతం రాయితీపై పశువుల దానాను స్థానిక రైతు సేవా కేంద్రం నందు మంగళవారం టిడిపి మండల అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, పశు వద్యాధికారి గణేష్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ మండలంలోని నాలుగు పంచాయతీలకు 340 బ్యాగులు వచ్చాయన్నారు. వీరబల్లి ంచాయతీకి 80, వంగిమళ్ళ పంచాయతీకి 80, పెద్దివీడు పంచాయతీకి 100, సోమవరం పంచాయతీకి 80 దాన బ్యాగులు పంపిణీ చేశామన్నారు. మిగతా పంచాయతీలకు ఒక్క వారంలో దాన బ్యాగులు వస్తాయన్నారు. మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు మాట్లాడుతూ రైతులకు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని చెప్పారు. ప్రభుత్వపరంగా అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పసుపోషకులు 50 శాతం రాయితీపై ప్రభుత్వం ఇస్తున్న పశువుల దాన ను సద్వినియోగపరుచుకొని పాడి పరిశ్రమను వృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, క్లస్టర్ ఇన్చార్జి చలపతి, కో కన్వీనర్ రమేష్, సొసైటీ బోర్డు డైరెక్టర్ విశ్వనాథరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లికార్జున, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఒక పథకంగా మార్చడం దుర్మార్గమైన చర్య

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం చట్టాన్ని పథకంగా మార్చి పేదల కడుపు కొట్టొద్దని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పేరు పథకంగా మార్చడమైనది. గ్రామీణ పేదలు వలసల నివారణ కోసం అప్పటి మన్మోహన్ సింగ్ సంకీర్ణ ప్రభుత్వం కమ్యూనిస్టుల సహకారంతో 2005లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సోనియా గాంధీ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీలు కలిసి వలసల నివారణ కోసం తీసుకొచ్చిన జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడుస్తూ పథకంగా మార్చడమైనది. దీనివలన ఉపాధి హామీ కూలీలకు తీవ్ర నష్టం జరగనున్నది. ఉపాధి హామీ పనిని ఎత్తివేసే దిశగా కేంద్రం ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ఈ విషయాన్ని గ్రామీణ మండల జిల్లా కేంద్రాలలో మన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉదృతం చేయాలని ఎక్కడికక్కడ బుధవారం నుంచి మండల కేంద్రంలో కూడా ఉద్యమాలు ప్రచారం ఉధృతం చేయాలని ఏదో ఒక రూపంలో ఆందోళన చేయాలని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎం జయరామయ్య వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి ఓబులవారిపల్లి మండలం అధ్యక్ష కార్యదర్శులు కే వెంకటరమణ మల్లికా రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగస్తుల యూనియన్ల ధర్నా

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగస్తుల యూనియన్ల ధర్నా ఐక్యవేదిక పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్ల సాధన కొరకై రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా సహకార అధికారి కార్యాలయం ఎదుట సంగాల ఉద్యోగస్తులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా అన్నమయ్య జిల్లా సహకార సంఘాల ఉద్యోగస్తులు రాయచోటిలోని జిల్లా సహకార అధికారి కార్యాలయం ఎదుటప్లకార్డులు మరియు నినాదాలతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. జిల్లా సాకార అధికారి అయినటువంటి గురు ప్రకాష్కి జిల్లా నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా సంఘ ల అధ్యక్షుడు సి వి సుబ్బారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా జనరల్ సెక్రెటరీ అయినా కే రెడ్డి బాబు మరియు రాష్ట్ర నాయకులు సాబ్జాన్, ఆంజనేయులు, ఆంజనేయ రెడ్డి, మరియు మదనపల్లి సబ్ డివిజన్కి సంబంధించిన పప్పు హరినాద్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి రాజంపేటకు సంబంధించిన వెంకటరమణ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ మరియు జిల్లాలో ఉన్న 46 సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.



## విజ్ఞానాన్ని పెంపొందించేది సైన్స్ : ప్రధానోపాధ్యాయురాలు కే.భారతి



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట మండలం కొత్త బోయిన పల్లి పీఎం శ్రీఎస్జెఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి అద్భుతమైన ప్రాజెక్టులను రూపొందించా రని,విద్యార్థులను చూస్తూఉంటే బాల శాస్త్రవేత్తలుగా కనిపిస్తున్నారని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు బి.శేషగిరి,అనిల్ కుమార్,యన్. రాజయ్య,మధురవాణి ల ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్ ను వీక్షించి, చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పారా శ్రీరాములు,ఎస్వీ రామరాజు, శివప్రసాద్ గౌడ్,చెన్న కేశవులు, విజయ బాస్కర్, అమరా వతి,దార్ల శ్రీనివాసులు ఆచారి, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## బాస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

### - ఆకట్టుకున్న అంబేడ్కర్ నాటక ప్రదర్శన



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం మదనపల్లెలోని సిఎస్ఐ కమ్యూనిటీ నందు రాజ్యాంగ శిల్పి అంబేడ్కర్ జీవిత చరిత్రపై రూపొందించిన సంఘం శరణం గచ్ఛామి నృత్య,గేయ నాటికను ప్రదర్శించారు. భారతీయ అంబేడ్కర్ సేన సౌజన్యంతో, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారు నాటిక ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన బాస్ ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పీటీయం శివప్రసాదులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మండ్యం ప్రభాకర్,హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు షంషీర్,బాస్ కేంద్ర కమిటీ సభ్యులు కె.వి.రమణలతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి,రాగి చెట్టుకు నీళ్లు పోసి నాటికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ భారతీయ అంబేడ్కర్ సేన పదమూడేళ్ల ప్రస్థానం,ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగిందని అభినందించారు. భవిష్యత్తులో ఈ సంస్థ సేవలు మరింత విస్తృతమై,మానవ వికాసానికి తోడ్పాడాలని ఆకాంక్షించారు. బాస్ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన అంబేడ్కర్ నాటిక చాలా గొప్పగా ఉందని,ఇది అందరూ చూడదగిన నాటిక అని,నాటిక తనను ఎంతో ప్రభావిత చేసిందని ఆయన చెప్పారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ బాస్ 13 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం,ఎంతో దిగ్విజయంగా కొనసాగిందని చెప్పారు. బాస్ కార్యకలాపాలకు ఎంతోమంది ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకారం అందించారని తెలిపి,వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు. భవిష్యత్తులో బాస్ చేపట్టే,సామాజిక సంస్కరణ ఉద్యమాలకు మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అంబేడ్కర్ కొందరివాడు కాదని ఆయన అందరివాడని తెలిజేసేందుకు, దేశం కోసం ఆయన కన్న కలలు - వేసిన ప్రణాళికలు వివరించేందుకు, అంబేడ్కర్ నాటిక రూపొందించబడిందని చెప్పారు. ఈ నాటిక తెలుగు,హిందీ,కన్నడ,తమిళ భాషల్లో ఇప్పటి వరకు 789 ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని,దేశవ్యాప్తంగా అంబేడ్కర్ నాటికకు మంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. అద్భుతమైన సంగీతం,సెట్టింగులు,నృత్యాలు, పాటలు, సందేశాలతో అంబేడ్కర్ నాటిక ఆద్యాంతం ఉత్కంఠభరితంగా సాగింది. నాటికలో అంబేడ్కర్ జీవితంలోని ప్రధాన ఘట్టాలను కళ్ళకు కట్టినట్టు ఆవిష్కరించారు. అంబేడ్కర్,రమాబాయి పాత్రలు అనేక సందర్భాల్లో శ్రోతల్ని కన్నీళ్లు పెట్టించాయి. సాంఘిక సమానత్వం కోసం, కుల నిర్మూలన - ఆర్థిక సమానత్వం కోసం స్టేట్ సోషలిజం సాధించాలని, అప్పుడే దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని, సమసమాజం సాక్షాత్కరిస్తుందని,ఇదే అంబేడ్కర్ లక్ష్యం అన్న సందేశంతో నాటిక ముగుస్తుంది. నాటికలోని నటీ నటులు జగ్గరాజు,సురేష్,రిజ్వానా బేగం,ప్రశాంత్,దివ్య,కావ్య,వినోద్ తదితరుల ను బాస్ నాయకులు శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ గంగిరెడ్డి,ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి,కర్ణాటక డిఎస్ఎస్ నాయకుడు మునివెంకటప్ప,పోర్డు లలితమ్మ,చైతన్య సొసైటీ కవితా రాణిలతోపాటు ముత్యాల మోహన్,నీరుగట్టి రమణ,కోనేటి దివాకర్, మంచూరి మారెప్ప,సొన్నికంటి రెడ్డెప్ప,జి.వి.రమణ,రాయల్ సూరీ,కె.టి.శేఖర్,శశిధర్,గంగాధర్,రెడ్డిప్రసాద్,బండకోట రవి,దేగాని రమణ,రాజేష్,అంజనప్ప,చిన్నప్ప తదితరులతోపాటు విద్యార్థులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం స్థానిక టోల్గేట్ వద్ద నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో. ఎంపీటీసీ పుష్పలత గురయ్యా ,రాష్ట్ర కార్యదర్శి ఈరన్న, శీను, శేఖర్, రాము, మనీ, సూరి సుబ్బరాయుడు ,నాగార్జున, హిందూ సంఘాల నుండి సుబ్బరాయుడు, దరిశ వెంకట్ రెడ్డి, సుగవాసి మల్లికార్జున, జయరాం రెడ్డి, సాయి ఆచారి పాల్గొని సంఘీభావం తెలియజేయడం జరిగినది రాజంపేట మొద్దు అనే నిదానంతో నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో పాయిగా ర్యాలీ కూడా చేపడం జరిగిందని వారు తెలియజేశారు.





# ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



## ఎమ్మెల్యే నల్లారి కిషోర్

**పీలేరు మేజర్‌న్యూస్:** ప్రత్యేక ప్రతిభావంతులు ఆత్మ విశ్వాసంతో జీవించడానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.పీలేరు మండలం పీలేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో పీలేరు నియోజక వర్గంలోని 260 మంది ప్రత్యేక ప్రతిభావంతులకు 39 లక్షలు విలువచేసే బ్యాటరీ సైకిళ్ళు, వీల్ చైర్లు, ఊత కర్రలు, వినికిడి యంత్రాలు తదితర సహాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు దివ్యాం గులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేయలేని విధంగా మన చంద్రబాబు ప్రభుత్వం 3వేల నుండి 6వేల వరకు పింఛన్ పెంచడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన అంతర్జాతీయదివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత బస్సు ప్రయాణం, స్థానిక సంస్థల్లో అవకాశం, హౌసింగ్ ప్రాజెక్టుల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు, క్రీడా కార్యక్రమాల్లోఅవకాశాలు,రాజధాని అమరావతిలో దివ్యాంగ భవన్ లాంటి పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి, పీలేరు నియోజకవర్గంలోని మండల స్థాయి అధికారులు, మరియు పీలేరు, కలికిరి, వాల్మీకి పురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పురం రామ్మూర్తి, మాలతి, కోసూరి చంద్రమౌళి, సింగిల్ విండో చైర్మన్ లు, యెల్లెల రెడ్డప్ప రెడ్డి, మద్దిపట్ల వెంకటరమణ నాయుడు, మూర్తి స్వామి, మండల పార్టీల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కే.ఎస్ షాబుద్దీన్, దామోదర్ రెడ్డి, గీతా రెడ్డి, నాయిని జగదీష్, తదితర టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# ఎస్.వి ఆయుర్వేద కళాశాలలో డాక్టర్ దివ్యకు అరుదైన గౌరవం



## – హెచ్ఓడి డాక్టర్ రాగమాల ఆధ్వర్యంలో ఘనసన్మానం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** శ్రీవెంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో చదువుకుని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన వైద్యురాలికి అదే కళాశాలలో అరుదైన గౌరవం లభించింది.ఎస్వి ఆయుర్వేద కళాశాలలో కౌమార భృత్య విభాగంలో ఎండీ పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో తొలి ర్యాంకు సాధించిన డాక్టర్ దివ్య వలిగట్లకు ఈ గౌరవం దక్కింది.గత ఆరు సంవత్సరాలుగా మదనపల్లిలో బెటర్ లైఫ్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ నిర్వహిస్తూ చిన్నపిల్లల వ్యాధుల చికిత్సలో విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ దివ్యను,కళాశాల నిర్వహించిన సంస్కార పీజీ ఓరియంటేషన్ ప్రోగ్రాంకు గెస్ట్ లెక్చరర్‌గా ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి ఆమె గురువు,కౌమార భృత్య విభాగ హెచ్ఓడి డాక్టర్ రాగమాలప్రత్యేకంగాఆహ్వానంపలికారు.ఈ సంద ర్భంగా డాక్టర్ దివ్య చిన్నపిల్లల్లో కనిపించే ఆటిజం వంటివ్యాధులపైఆయుర్వేద చికిత్స విధానాలు, తాను సాధించిన విజయవంతమైన చికిత్స అను భవాలను జూనియర్ విద్యార్థులతో పంచుకు న్నారు.దీంతో విద్యార్థుల్లో ఆయుర్వేద వైద్యంపై మరింత ఆసక్తి పెరిగిందని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.కార్యక్రమం అనంతరం డాక్టర్ దివ్యను విభాగ హెచ్ఓడి డాక్టర్ రాగమాలతో పాటు ఇతర ప్రొఫెసర్లు ఘనంగా సన్మానిం చారు.ఈఅవకాశం కల్పించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్,హెచ్ఓడి డాక్టర్ రాగమాలకు డాక్టర్ దివ్య వలిగట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# మిట్స్ యూనివర్శిటీకి ప్రతిష్టాత్మక ఎఎఎ రేటింగ్స్

## ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి హర్షం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మదనపల్లె (మిట్స్ యూనివర్శిటీ)కి జాతీయ స్థాయిలో టాప్ 20 కళాశాలగా ఏఏఏ రేటింగ్ లభించిందని కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు. జాతీయస్థాయిలో ఎన్.పీ.టి.ఈ.ఎల్ వారు ఆన్లైనులో జులై – డిసెంబర్ 2025 సెషనులో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మొత్తం 9224 సర్టిఫికెట్ కోర్సులకు హాజరు కాగా అందులో 7155 ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో ఎన్.పీ.టీ.ఈ.ఎల్ సర్టిఫికెట్ ను పొందడమే కాక,142 మందికి గోల్డ్ రేటింగ్,సిల్వర్ 1419 మరియు ఎలైట్ 3623కి లభించిందని,అంతే కాకుండా కళాశాలకు ఎఎఎ రేటింగుతోపాటు టాప్ 20లో మిట్స్ కళాశాలకు జాతీయ స్థాయిలో 11వ ర్యాంక్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకుగా గుర్తింపును అందించి నట్లుఆయన అన్నారు.కళాశాలకు ఎన్.పీ.టీ. ఈ.ఎల్ వారు అందించిన ఈ గుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు అధ్యాపకులు చేసిన కృషికి మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల విద్యార్థులు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎక్కడంటే అక్కడ ఆగిపోతున్న పీలేరు ఎర్ర బస్సు




**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు డిపోకు చెందిన ఎర్ర బస్సులు ఎక్కడంటే ఎక్కడ ఆగిపోతున్నాయి. పీలేరు సుండుపల్లి మార్గంలో పోతున్న రెండు వేరువేరు ప్రాంతాలలో బస్సులు ఆగిపోయాయి. డ్రైవర్ ను విచారించగా బస్సు వెనుక భాగం టైరులో పూర్తిగా గాలి లేకపోవ డంతో ఆగిపోయాయి అని అన్నారు. వెంటనే డ్రైవర్లు అదనపు టైర్లు తగిలించారు. దీనివల్ల ప్రయాణికులు ఉద్యోగులు అరగంట ఆగాల్సి వచ్చింది. కెవిపల్లి, నూతన కాలువ గర్ని మిట్ట , సుండుపల్లి, పింఛ మార్గాలలో ఈ డొక్కు బస్సులు తిరుగుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ డీఎం కార్యాల యం గ్యారేజీ ఒకే చోట ఉన్నాయి. ఈ డిపోలో 50 శాతం ఆర్టీసీ బస్సులు 50% అద్దె బస్సులు ఉన్నాయి. అద్దె బస్సులు మాత్రం ఉదయం బస్టాండుకు రావడం సాయంత్రం యజమానుల ఇండ్ల వద్దకు పోతున్నాయి. గ్యారేజీలో తగినంత సిబ్బంది ఉన్నారు. ప్రతి దినం ఉదయం డిపో మేనేజర్ గ్యారేజీ లోనే ఉంటారు బస్సు గ్యారేజ్ నుండి బస్టాండ్ట కి వెళ్ళప్పుడు టైర్లు, హారన్, సీట్లు, ఇంజన్‌కండిషన్, బ్రేకులు పనిచేస్తున్నాయా లేదా అనే చూసే బాధ్యత గ్యారేజీ అధికారిపై ఉన్నది ట్యాంకులో ఎంత ఇంధనం వేశారు , బస్సు లోపల పరిశుభ్రంగా ఉన్నదా లేదా అనే చూసే బాధ్యత గ్యారేజ్ అధికారి ఫోర్ మెన్ పై బాధ్యత ఉన్నది. పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# జెఎన్టియుఎ సౌత్ జోన్ ఫుట్ బాల్ జట్టుకు ఆదిత్య విద్యార్థి ఎంపిక

## – అభినందించిన కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగా రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న బి.శశి కుమార్ మంగళవారం జేఎన్టియుసిఈ ఇంజనీరింగ్ కళాశాల, పులి వెందుల నందు జరిగిన జేఎన్టియుఎ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్ (పురుషుల) జట్టుకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్ జట్టుకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.ఈ విద్యార్థి భవిష్యత్తులో ఫుట్ బాల్ క్రీడలో రాష్ట్ర, జాతీయ స్థాయిలోఅద్భుతంగారాణించాలని తద్వారా కళాశాలమరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.సదరు విద్యార్థిని కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి ప్రెసిడెంట్ ఎం.నాగ మల్లారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్.పి.రాయుడు ఈసీఈ విభాగం కె.వెంకట వరప్రసాద్ మరియు ఫిజికల్ డైరెక్టర్లు ఆర్.సురేంద్రబాబు,ఎస్.జబీవుల్లా వివిధ విభాగాధిపతులు, అధ్యా పకులు మరియు తన సహచర విద్యార్థులు శశికుమారుని అభినందించారు.

# ఎపిఆర్‌ఆర్టీసీలో ఆదర్శ ఉద్యోగులకు అభినందనలు

## – మదనపల్లె టూ డిపో మేనేజర్ అమరనాథ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి – 2 డిపో మెయిన్ గేటు వద్ద డిపో మేనేజర్ అమరనాథ్ ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ,గేటు మీటింగును ఘనంగా నిర్వహించడం జరిగింది.మంగళవారం మదనపల్లి 2 డిపోలో ఈపికె,కెఎంపిఎల్ పెంచాలని జీరో ఫెయిల్యూర్ ఉండేలా చూడాలని ఉద్యో గులకు తెలిపారు.డిపోలో పనిచేసే ఆదర్శ ఉద్యోగులకు ప్రసంసా ప్రత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న శ్రీశక్తి పథకాన్ని డ్రైవర్లు కండక్టర్లు బాధ్యతగా,ప్రభుత్వానికి,ఆర్టీసీకి సహకరిస్తూ డిపోకుమంచిపేరు తీసుకురావాలని సిబ్బందికి సూచనలు,సలహాలు ఇచ్చారు. అలాగే ఈ నెల 20 నుండి జరిగే డోర్ డెలివరీ కార్యక్రమంలో అందురూ పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యోగులకు ఆయన పిలుపునిచ్చారు.

# న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కోరిన పీలేరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బీసీ పురుషోత్తం రెడ్డి,ఆర్ చంద్రశేఖర్

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు కోర్టులో పనిచేస్తున్న న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించాలని పీలేరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బీసీపురుషోత్తం రెడ్డి, ఆర్ చంద్రశేఖర్,లు మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పీలేరు కోర్టులో పనిచేస్తున్న చాలామంది న్యాయవాదులకు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతూ వేలకు వేల రూపాయలు ఇంటి బాడుగులు చెల్లిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికోసం ప్రభుత్వం ఇంటి స్థలాలుఇచ్చిఅడ్వకేట్స్‌కాలనీ ఏర్పాటు చేయాలని విన్నవించుకోవడం జరిగింది ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అర్హులను గుర్తించి వారి పేర్లు ఇచ్చినట్లయితే అందరికీ న్యాయం చేస్తామని అడ్వకేట్స్ కాలనీఏర్పాటుచేస్తామనిస్పష్టమైనహామీ ఇవ్వడంజరిగింది. కార్యక్రమంలో సీని యర్‌న్యాయవాది సివి.రెడ్డి, యువ న్యాయవాది టి ఎల్ వెంకటేష్ పాల్గొన్నారు



# మద్యం సేవించి వాహనాలు నడిపితే మూల్యం చెల్లించుకోక తప్పదు



చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్

**చిట్వేల్ ,మేజర్‌న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే మూల్యం చెల్లించుకోక తప్పదని చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు జాగ్రత్త పడకపోతే పిల్లల తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన అవసరం అన్నారు. విచ్చలవిడిగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కొరడా గోలుస్తామన్నారు. చట్టాలపై ప్రజలకు అవగాహన వచ్చినప్పుడే ప్రజల్లో ఉండే అనుమానాలు తొలగిపోతాయన్నారు. చిన్నపిల్లలకు సరదాగా మీరు బైకు ఇచ్చి బయటికి పంపిస్తే ఆ తప్పు తల్లిదండ్రుల పై పడుతుందని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అధిక లోడు వేసుకుని ఆటోలో మించిన ప్యాసింజర్లతో ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మీకు తోచినట్టుగా ఆటో డ్రైవర్లు ఆటో యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలను స్కూలుకు తీసుకు వచ్చేసమయంలోఆటోలో ఎంతమంది కూర్చోవాలని అంతవరకే ఉండాలే తప్ప పిల్లలను కుక్కి 20 మందికి పైగా ఎక్కించడం ప్రమాదకరమని ఆటో వారికిహెచ్చరించారు.ఒకప్రమాదం కుటుంబాలను వేధిస్తుందని గుర్తు చేశారు. పేకాట, పబ్లిక్ ప్రదేశాలలో మద్యం ,సేవించుట ప్రశాంతమైన గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం. గంజాయి, సరఫరా కోడిపందాలు, ఎర్రచందనం అక్రమ రవాణా, వంటి వాటిపై ప్రత్యేక చొరవతో పోలీసులు ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు డేగ కన్నుతో పోలీసులు చూస్తూ ఉంటారని గుర్తు చేశారు. ప్రశాంతమైన పల్లె వాతావరణం ఎలాంటి అలజడలకు గురికాకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. పాత బస్టాండ్‌లో దుకాణదారులు వారి వారి హద్దుల్లో దుకాణాలు ఉంచుకోవాలని ఇష్టం వచ్చినట్లు రోడ్డుపైకి వచ్చి దుకాణాలు పెట్టడం ద్వారా ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందికరంగా మారితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డిజిటల్ యుగంలో యువత కూడ డిజిటల్‌గా మారాలి : డిజిటల్ స్కిల్స్ ట్రైనర్ గణేష్

**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** యుగంలో యువత కూడ డిజిటల్ గా మారాలని డిజిటల్ స్కిల్స్ ట్రైనర్ దేరంగుల గణేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్టానిక ఎస్టికేఆర్ డిగ్రీ పీజి కళాశాల విద్యార్థులకు డిజిటల్స్ స్కిల్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా గణేష్ మాట్లాడుతు డిజిటల్ స్కిల్స్ ను ఉపయోగించుకొని ప్రతి ఒక్కరు చదువుతో పాటు ఆదాయం సంపాదించే మార్గాలపై అవగాహన కల్గి ఉండాలని తెలిపారు. హే గురు డిజిటల్ కెరీర్ అనే కంపెనీ ద్వార ప్రతి విద్యార్థికి ఆదాయ సంపాదన ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్, ఉపాధిఅవకాశాలగురించి క్లుప్తంగా వివరించారు. కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతు యువత భవిష్యత్తుకు డిజిటల్ నైపుణ్యాలు కీలకమని తెలిపారు. మారుమూల ప్రాంతాలలో యువతకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేస్తున్న ట్రైనర్ గణేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా సుగావాసి ప్రసాద్ బాబు

– ఘనంగా సన్మానించిన మదనపల్లి కూటమి యువనాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా సువాసి ప్రసాద్ బాబుని నియమిస్తూ పార్టీ అధిష్టానం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా సూచనల మేరకు మదనపల్లి పట్టణానికి చెందిన కూటమి పార్టీలకు చెందిన టిడిపి,జనసేన యువ నాయకులు రెడ్డి రాయల్,చల్లా చలపతి, మంజునాథ్, నాయక్, నర్రి,శివాజీ,శ్రీకాంత్ తదితరులు రాయచోటలోని సుగవాసి ప్రసాద్ బాబు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సుగవాసి ప్రసాద్ బాబు అవిరాళ కృషి చేశారన్నారు.ఆయన సమర్థతను గుర్తించి పార్టీ అధిష్టానం రాజంపేట పార్లమెంటు అధ్యక్షులుగా నియమించడం శుభసూచకమన్నారు.తన తండ్రి స్వర్గీయ సుగవాసి పాలకొండరాయుడు నుండి రాజకీయ వారసత్వాన్ని సువాసి ప్రసాద్ బాబు పునికి పుచ్చుకున్నారన్నారు.ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు పునరంకితమవుతున్నారని కొనియాడారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,నియోజకవర్గ ప్రజల తరపున సుగవాసి ప్రసాద్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిం చారు. ఆయన సారధ్యంలో పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ మరింత శక్తివంతంగా తయారవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంలోనే పేద ప్రజలకు న్యాయం

పీకే ఎంయుడిఎ ఛైర్మన్ సురేష్ బాబు...



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సురేష్ బాబు అధికారులు పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలు, మండలాలు, మేజర్ పంచాయతీలలో అనధికార లేఔట్లు, ఫ్లాట్ల క్రమబద్ధీకరణ ప్రతి ఒక్కరికి ఓ సువర్ణ అవకాశమని తెలిపారు.చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గతంలో అనధికార లేఔట్లు సమస్యలపై ఇబ్బందులు పడుతున్న మధ్యతరగతి, పేద ప్రజలకుభవిష్యత్తులో ప్లాట్ల విషయమై ఇబ్బందులు లేకుండా క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 23 లోపు లేఔట్లకు 14 శాతం ఓపెన్ ఖరీదులో 50% మినాయింపు ఇవ్వడం జరుగు తుం దన్నారు. లేఔట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణతో భవిష్యత్తులో ఏ విధమైన ఇతర అదనపు చార్జీలు లేకుండా భవనాలకు అనుమతి, ప్లాన్ అనుమతితో బ్యాంకు రుణ అవకాశం, న్యాయబద్ధంగా తన స్థలము అమ్ముకునే వెసులుబాటు, చట్టబద్ధంగా స్థలానికి భద్రత ఉంటుందని తెలిపారు. వచ్చే ఏడాది 23వ తేదీ లోపు దరఖాస్తు చేయని అనధికార లేవట్ల స్థలాల యందు భవిష్యత్తులో ఎలాంటి భవనాలకు అనుమతులు ఉండవని అలా నిర్మించిన చట్టపరమైన చర్యలు చేపట్టి కూల్చి వేయడం జరుగు తుందన్నారు.దీంతోపాటు అమ్మకం కొనుగోలు వీలు లేకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో నిషేధం అమలు పరుస్తామన్నారు. ఈ అవకాశాన్ని మధ్యతరగతి, నిరుపేద, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ,లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, పి కే యం యు డి ఎ సెక్రటరీ మనోహర్, ఏఎస్ఐ నజీర్ భాష,టిడిపి మండలపార్టీఅధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, కుప్పం సింగల్ విండో అధ్యక్షుడు రఫీ, రవిచంద్ర బాబు, టిడిపి రాష్ట్రబీసీఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, దేరం గులచంద్ర, పురుషోత్తం , వీఆర్వో నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసరావు, రెవిన్యూ, మండల పరిషత్అధికారులు,మండలంలోనిటిడిపి నాయ కులు, కార్యకర్తలుతదితరులుపెద్దఎత్తున పాల్గొన్నారు

## పాఠశాలలో విద్యార్థులకు స్పెషల్ ఆధార్ క్యాంప్స్



**కలకడ, మేజర్‌న్యూస్ :** కలకడ మండలంలోని పాఠశాలలో ఆయా తేదీలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నందున, ఆ స్కూల్ నందు చదివే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సంబంధిత పాఠశాలలకు తీసుకువచ్చి, ఐదు సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ఆధార్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి. తల్లికి వందనము అమౌంట్ ప్రభుత్వము నుండి నగదు లబ్ధి జరగాలన్నా పిల్లలకు 5 సంవత్సరముల నిండిన తర్వాత ఆధార్ సెంటర్ నందు వారి వేలిముద్రలు తప్పక అప్డేట్ చేసుకోవాలి. ఇదే సందర్భంగా కలకడఎంపీడీవోకలకడగ్రామ పంచాయతీలో ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్‌తో కలిసి సందర్శించి, అక్కడి ఆధార్ సిబ్బంది పనితీరును పరిశీలించి, సరిగా నమోదు చేయాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే ప్రతి క్యాంపులో మంచి పురోగతి సాధించాలని ఎంపీడీఓ సంబంధిత సిబ్బందికి తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణం రామ్ నగర్ చెందిన సయ్యద్ దిల్షాద్‌కి 42,200/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వారి నివాసం వద్ద ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు.అరవ శ్రీధర్ మాట్లాడుతూ"ప్రజల కష్టకాలంలోకూటమిప్రభుత్వంఅండగానిలుస్తోంది.బాధలోఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరే విధంగా చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉన్నాము" అని తెలిపారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ "ఆరోగ్యం బాగాలేక తీవ్రమైనఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒకఆశగా నిలుస్తుంది." అని పేర్కొన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అధికారుల సమీక్ష సమావేశం



**రామాపురం ,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం ఎమ్మార్వో ఆఫీస్ నందు జరిగిన సమావేశంలో మండల తాసిల్దార్ మరియు మండల ఎంపీడీవో మండల ఎస్ఐ సమీక్ష నిర్వహిం చారు. కొత్తగా వచ్చిన ఎస్ఐ గౌరవ ప్రదంగా తాసిల్దార్‌నీ ఎస్ఐ కలవడం జరిగినది. ఎస్ఐని తాసిల్దార్‌గస్వాగతిస్తూ సత్కరించబడినది. కార్యక్రమం లో మండల తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను రెవెన్యూ పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి సమన్వయంగారైతులసమస్యలనుపరిష్కరించుటకుకృషి చేయాలని ఆయనకోరారు. ఎండిఓమాట్లాడుతూసచివాలయంసిబ్బంది విధులకుసక్రమం గా హాజరుకావాలని ప్రతిరోజు ఉదయం సాయంత్రం. బయోమెట్రి క్ వేయ వలెనని ఆయన అన్నారు.ఎస్ఐ మాట్లాడుతూ. భూ వివాదాలు సమస్యలను సమిష్టిగా కలిసిరెవెన్యూపోలీస్ డిపార్ట్మెంట్ కలిసిపరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు ఎంపీడీవో జాషువా . ఎస్ఐ శివకుమార్ డిటికృపావతి ఎమ్మార్వై.సమద్‌ఖాన్ మండల సిబ్బంది. వీఆర్వోలు పాల్గొన్నారు.

# అన్యమత ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలం స్థానిక కొత్త కోడూరుదగ్గరలోనిఎస్టీ కాలనీలో రాత్రిళ్ళు జరుగుతున్న అన్యమత ప్రచారాన్ని చేస్తూన్నా వారిపై రైల్వే కోడూరు మండల పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్ కి అలాగే స్థానిక ఎమ్మార్వోకి అన్యమత ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవలసినదిగా కొత్తకోడూరు కాలనీ వాసులు మరియు వివిధ హిందూ ధార్మిక సంఘాల సమక్షంలో రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రామాపురం, మేజర్‌న్యూస్ :** దాతల సహకారంతో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామనీఅధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ అన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్న...రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ఈ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీరబల్లి(మం),సానిపాయ(గ్రా) వాస్తవ్యులు పైడి.వెంకటయ్య 4వ వర్ధంతి సంధర్భంగా ఆయన కుమారుడు పైడి.పరమేశ్వర్ ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత పైడి.పరమేశ్వర్ మాట్లాడుతు మా తండ్రి పైడి.వెంకటయ్య 4 వ వర్ధంతి సందర్భంగా నా వంతుగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాసం - నగర సంకీర్తన

రైల్వేకోడూరు **మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య సంఘం రైల్వే కోడూర్ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ / ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాసం-నగరసంకీర్తనమొదటిరోజుభక్తిభావంతో రామనామ సంకీర్తనతో అత్యధికమంది భక్తజన సమూహంతో కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి వాసవి మాత కృపా కటాక్షములు శ్రీరామచంద్రమూర్తి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు



▪ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ▪ డిప్యూటీ హెచ్.ఈ.ఓ మహమ్మద్ రఫీ

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : స్క్రబ్ టైఫస్ వ్యాధి అంటువ్యాధి కాదని ఈ వ్యాధిపై ప్రజలు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు సబ్ యూనిట్ అధికారి ఖలీలుల్లాఖాన్ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకుమదనపల్లిరూరల్ పీ హెచ్.సి బొమ్మనచెర్వు పరిధిలో ఉన్న బాబు కాలనీలో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా మంగళవారం స్థానిక పీ.హెచ్.సి వైద్యులు డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు మదనపల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖలీలుల్లాఖాన్,ప్రజలకు స్క్రబ్ టైఫస్ వ్యాధి మరియు డెంగీ జ్వరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెచ్.ఈ.ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుతూస్క్రబ్ టైఫస్ అనేది ఒక చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వచ్చే ఇన్ఫెక్షన్.ఇది సాధారణంగా పొలాలు,గడ్డి, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందన్నారు.కాటు వేసిన చోట నల్ల మచ్చ (ఎస్కార్) ఏర్పడుతుంది మరియు తీవ్రమైన జ్వరం వస్తుంది.5 రోజులకంటే ఎక్కువగా జ్వరం ఉండుట,శరీరంపై నల్ల మచ్చలు ఏర్పడుతాయి ,తలనొప్పి,శరీర నొప్పులు ఉంటాయి,ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, బలహీనత, అలసి పోవడం,ఈ వ్యాధి వల్ల ఊపిరి తిత్తులు ,కిడ్నీ, మెదడు పనిచేయడంలో మందకొడిగా ఉండడం ఈ వ్యాధి లక్షణాలన్నారు.ఈ వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్ష (ఐ.జి.ఎమ్.ఎలిసా) పరీక్ష ఏరియా హస్పటల్,జిల్లా హస్పటల్‌లో ఉచితంగా చేస్తారు. చికిత్సలో భాగంగా డాక్టర్ ఇచ్చే డాక్సీసైక్లిన్ లేదా అజీత్రోమైసిన్ మందులతో పూర్తిగా నయమవుతుంది.జ్వరం ఎక్కువ రోజులు ఉన్నవారు తక్షణం వైద్యుని సంప్రదించాలి.సూచించిన ప్రకారం పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని మరియు వ్యాధి ఎలా నివారించాలనే దానిపై సాధారణ ప్రజల కోసం సూచనలు పాటించాలని తెలిపారు. ముక్యంగా పొలాలు లేదా గడ్డి ప్రాంతాలకు వెళ్లేప్పుడు పూర్తి చేతుల షర్టులు,పూర్తి ప్యాంట్, మూసివున్న బూట్లు ధరించాలి,చిగ్గర్ కాట్లను నివారించడానికి బెం జాయిల్ బెంజాట్ ఉన్న రిపెలెంట్లు చర్మంపై/బట్టలపై ఉపయోగించాలి, నేలపైకూర్చోవడం/వాలడం అవసరైతే గుడ్డ/పరుపు ఉపయోగించాలి, చుట్టు పక్కల గడ్డి,పొదలు తొలగించాలి,మైట్ నివాసాలను తగ్గించడానికి కీటకనాశకాలు డి.డి.టి లేక పైరిత్రం వంటివి స్ప్రేగాఉపయోగించాల,ఇళ్లచుట్టూ శుభ్రత,ఎలుకలను,పంది కుక్కలను నియంత్రించాలి (ఎలుకలు మైట్‌కు వాహకాలు) బోరియలను పూడ్చి వేయాలి, రైతులు పొలాల దగ్గర పైజాగ్రత్తలు పాటించాలన్నారు. పైలక్షణాలు కన్పించిన యెడల ఆలస్యం చేయకుండా సమీపంలో ఉన్న ఆశా కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని తద్వారా నివారణ చర్యలు ఆరోగ్య శాఖల చేపట్టడం జరుగుతుందని భాదితులకు మెరుగైన వైద్యం కొరకు ఉన్నత అస్పత్రికి రెఫెర్ చేయడం జరుగుతుం దన్నారు. వ్యాధిని తొలిదశలో గుర్తించి చికిత్స పొందాలని లేని యెడల శరీరం లోని ముఖ్య అవయవాలు గుండె,కిడ్నీ,మెదడు,ఊపిరి తిత్తులు పనిచేయడంలో సమస్య ఏర్పడి ప్రాణం పోయే అవకాశం ఉందన్నారు.అనంతరం కరపత్రాలు పంపిణీ చేయడంజరిగింది.ర్యాలీనిర్వహించడం జరిగింది. కార్యక్రమంలోసి.హెచ్.ఓ అనూష,ఆశా కార్యకర్తలు,104వాహన సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# వెలుగు సంస్థలో చిన్నారులు,వృద్ధులకు స్వెటర్లు పంపిణీ

– హాజరైన పట్టణ ప్రముఖులు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాంశాలలో చిన్నారులు,వృద్ధులు స్వెటర్లను పంపిణీ చేశారు.సోమవారం మారిపురి వెంకటస్వామి నాయుడు 20వ వర్ధంతి,ఆయన సతీమణి మారిపురి లక్ష్మమ్మ,ఆయన కుమారుడు మారిపురి కృష్ణమూర్తి నాయుడు జ్ఞాపకార్థం,కోడలు ఇందిరా కుమారి మరియు మనవడు మారిపురి దిలీప్ కుమార్,సంధ్యశ్రీ దంపతులు,మనువరాలు రమ్య మణి,కిషోర్ కుమార్ దంపతులు చిన్నారులకు స్వెటర్లనుఅందజేశారు.ఇంతకువెలుగు వృద్ధాశ్రమంలో వృద్ధులకు స్వెటర్లను పంపిణీ చేశారు. వృద్ధులు మరియు చిన్నారులు మారిపురి వెంకట స్వామి నాయుడు కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.మారిపురి దిలీప్ కుమార్,సంధ్యశ్రీ దంపతులు చిన్నారులను ప్రేమతో పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.వెలుగు సంస్థకు రావడం చిన్నారులు,వృద్ధులను కలుసుకోవడంఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. చివరగా మారిపురి దిలీప్ కుమార్,సంధ్య శ్రీ దంపతులను,ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిసాహెబ్ వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్



రెడ్డి శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో మారిపురి దిలీప్ కుమార్,సంధ్యశ్రీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,వార్డెన్ స్వీటీ, సోషల్ వర్కర్ గీత పాల్గొన్నారు.

# రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని దీక్షలోపాల్గొన్న కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :**
అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాక గ్రామానికి అత్యంత సమీపంలో ఉన్నటువంటి రాజంపేట పట్టణాన్నిరాజంపేట జిల్లా కేంద్రంగా చేయకుండా రాళ్ళల్లో, కొండల్లో ఎటువంటి సదుపాయాలు లేకుండా ఉన్నటువంటి రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించి పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్‌రెడ్డి తుగ్లక్ పాలనసాగించి, సునకానందం పొందడమే కాకుండా,రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి,యం.పి పాపాల పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాజంపేటకు పట్టణానికి తీరని ద్రోహం చేసి రాజంపేట ప్రజలను విసిగించారని ఇప్పుడు దీనిమీద మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టిపెట్టి రాజంపేట ప్రజలమనోభావాలనుదెబ్బ తినకుండా రాజంపేటను వెంటనే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, మేడికొండు రవికుమార్ నాయుడు, మాజీ అధ్యక్షులు బాపనయ్య నాయుడు, ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్ చౌదరి,కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,చెరువుప్రెసిడెంట్‌నాగినేని నాగేశ్వంరావు, సింగల్ విండో ప్రెసిడెంట్ మణి నాయుడు, దివాకర్‌నాయుడు,తులసినాగేంద్ర, రాముయాదవ్, గండికోట రామకృష్ణయ్య, కొల్లపనేని వెంకటేశ్వర్లు నాయుడు ఎన్‌డిఏ కూటమి నాయకులు రాజంపేట ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ పరిశీలించిన సిఐటియు జిల్లా నాయకులు

సమస్యల పరిష్కరించాలని డిమాండ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :**
రైల్వే కోడూరులో ఉన్న బీసీ హాస్టల్లో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల నాయకులు, కర్రతోటే హరి నారాయణ, మంగళ వారం సందర్శించి, అక్కడ ఉన్న పాలిటెక్నిక్ విద్యార్థులు, హై స్కూల్ విద్యార్థులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా దోమలు ఉన్నాయని, వాటిని తట్టుకోలేక పోతున్నామని, వాటినివారణకోసంచర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన సిఐటియు నాయకులు, సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ కి ఫోన్ చేసి తక్షణం 15వ ఫైనాన్సు నిధులు కింద, దోమలు నివారణ కోసం,ఫ్యాగి0గ్ చేయాలని చెప్పారు. మిషను చెడిపోయి ఉన్నది. ఏదో విధంగా స్ప్రే చేపిస్తానని హామీ ఇచ్చారు. వర్షం వస్తే రూములు తడుస్తున్నాయని, చాలా ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. ప్రత్యమ్న ఏర్పాటు చేయాలని, రూములు రిపేర్ చేయించాలనివార్డెన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. పెద్ద పిల్లలకు నెలకు 150 రూపాయలు కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాల్సి ఉండగా మూడు సంవత్సరాలుగా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. బట్టలు ఉతుక్కోవాలన్నా, స్నానం చేయాలన్నా, నూనెలు,



చెప్పులు, కట్టింగులకు, ఇన్ని నెలల ఇవ్వకుంటే ఎలాఉంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కొన్ని నెలలుగా కాస్మోటిక్స్ ఇవ్వలేదని వాటిని తక్షణమే ప్రభుత్వంకాస్మోటిక్‌చార్జీలు చెల్లించాలని సిఐటియు అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

# రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలి : మలిశెట్టి రాహుల్



**చిట్వేల్,మేజర్ న్యూస్ :** గతాన్ని గుర్తు పెట్టుకొని రాజంపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులు మలిశెట్టి రాహుల్, ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారు పరిపాలన సౌలభ్యం కోసం రాజంపేటను అనుకూలమైన ప్రాంతంగా భావించి 120 సంవత్సరాల క్రితమే సబ్ కలెక్టర్ ఆఫీసును ఏర్పాటు చేశారన్నారు. అక్కడనుంచిపాలనసాగించారు తర్వాత స్వతంత్రం తరువాతఅప్పటిప్రభుత్వాలునియోజకవర్గ కేంద్రంగా రాజంపేట ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికలప్రక్రియప్రారంభం తర్వాత రాజంపేట తాలూకాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండేవని రాజంపేట, రైల్వే కోడూరు, చిట్వేలి, సమితులుగా కొనసాగి కడప జిల్లా పరిషత్ లో రాజంపేట తాలూకా నుండి ముగ్గురు సమితి ప్రెసిడెంట్లు ప్రాతినిధ్యం,వహించిన ఘనత రాజంపేటకు ఉందన్నారు. రాజంపేట రెవెన్యూ డివిజన్లో బద్వేలు కూడా కొంతకాలం క్రితం వరకు కొనసాగిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రభుత్వం వీటి ని పరిశీలించి పరిపాలన సౌలభ్యం అలాగే అధిక ప్రజానీకం కోరిక మేరకు రాజంపేట ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని రాహుల్ కోరారు.

# సెల్ టవర్ కోసం కొండెక్కిన గ్రామస్తులు



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండలం ముద్దలదొడ్డి ప్రజలకు కనీసం సెల్ టవర్ యోగం లేక వెనుకబడిపోయారు.నేడు టెక్నాలజీ మారుమూల ప్రాంతానికి సైతం విస్తరించి అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నా, సెల్ టవర్ లేక రేషన్, పింఛన్, సంక్షేమ పథకాల కోసం ఈ కేవైసీ చేయాలంటే 30 అడుగుల ఎత్తున ఉన్న గుట్ట ఎక్కాల్సిందే. ఈ పరిస్థితిపై విసిగిపోయిన ప్రజలు మంగళవారం గుట్టెక్కి సెల్ టవర్ కోసం తమ నిరసనగళం విప్పారు. ఈ సందర్భంగా టీడీపి నాయకుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా సెల్ టవర్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

# చట్టసభల్లో బీసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

▪ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా ▪ హాజరైన బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** చట్టసభల్లో బీసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు డిమాండ్ చేశారు. మంగళవారందేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ మహాధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీచందు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జయలలిత,బి.ఎస్.పి వ్యవస్థాపకులు కాన్షీరాం గతంలో పెద్దఎత్తున జంతర్ మంతర్ వద్ద ఎన్నో పోరాటాలు చేశారని,వారి పోరాటాన్ని ఇంకా కొనసాగించడం బీసీ ఉద్యమాన్ని,హక్కులకోసం ఇంకా నడిపించడం విచారకర మన్నారు.ఏపిలో 1986లో ఆగిన బీసీ రిజర్వేషన్ల హక్కులు నేటికీ పరిష్కారం కాకపోవడం పాలకుల చేతగాని తనమేనని విమర్శించారు. ఇప్పటికైనామహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 33శాతం సబ్ కోటా,ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు,హైకోర్టు,సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో రిజర్వేషన్లు,జన గణనలో బీసీల కులగణన చేపట్టాలన్నారు.నామినేటెడ్ పదవులు జనాభా దామాషా ప్రకారం బీసీలకు కేటాయించాలి,కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడంతోపాటు క్రిమిలేయర్ తొలగించి, జాతీయ స్థాయిలోబీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి వాకా వెంగళరావు అధ్యక్షత వహించగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నరసింహులు ,బహుజనసేననాయకులుగిన్నెలమనోహర్ రెడ్డి,బీసీ నాయకులు చంద్రమౌళి, పద్మలత, పెద్దఎత్తున బిసి మహిళా నాయకురాళ్లు,నాయకులు పాల్గొన్నారు.

# మదనపల్లి యూటీఎఫ్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి మండల యుటిఎఫ్ కార్యవర్గ ఎన్నిక మంగళవారం జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది.గౌరవాధ్యక్షులు బి.లక్ష్మీపతి,అధ్యక్షులు డి.ఆర్.నాగభూషణం నాయుడు,ప్రధాన కార్యదర్శి కె.విజయ్ కుమార్,మహిళా సహాధ్యక్షులు శివగంగ,సహాధ్యక్షులు ఇమ్రాన్ బాషా,ఆర్థిక కార్యదర్శి నరసింహులు ఏకగ్రీవంగాఎన్నిక కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా సహాధ్యక్షురాలు హేమలత హాజరయ్యారు.నూతన కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.అలాగే 21వ తేదీన పీలేరులో జరిగే అన్నమయ్య జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని మదనపల్లి మండలం యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు.





# కోటి సంతకాల సేకరణ ర్యాలీ సూపర్ సక్సెస్

▪ అధిక సంఖ్యలో పాల్గొన్న తంబళ్లపల్లి వైసిపి శ్రేణులు ▪ కృతజ్ఞతలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిచేపట్టిన కోటి సంతకాల సేకరణకు మద్దతుగా రాయచోటిలో నిర్వహించిన దిగ్విజయం చేసిన ప్రజలు మరియు వైసీపీ కార్యకర్తలకు నాయకులు,ప్రతిఒక్కరికిఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటికి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి,తంబళ్లపల్లి ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా ముగిసిందన్నారు.ఈ మహా యజ్ఞంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు,నాయకులతో వేల సంఖ్యలో పాల్గొని వైసిపి సత్తా ఏమిటో నిరూపించారని కొనియాడారు.ఇదే స్ఫూర్తితో మున్ముందు పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, పిటిఎం బూత్ కమిటీ అధ్యక్షుడు కే.మంజునాథ్ రెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు సురేంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడుసిఆర్చిన్నికృష్ణ,హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి, పట్టణ బూత్ కమిటీ అధ్యక్షుడుఇంతియాజ్, మాజీ సచివాలయ కన్వీనర్ వరప్రసాద్,టి.జనార్ధన్, జి.చాంద్ భాష, బాంబే మోదిన్, బీసీ కాలనీ బావ జాన్, నిమ్మకాయల ప్రదీప్, అంజమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని పరసతోపు సమీపం లోమంగళవారంరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే. .పెద్దమండెం మండలం ముసలికుంటకు చెందిన దేవేంద్ర కుమారుడు ఎం రాము(15) సొంత పనుల నిమిత్తం తన స్వస్థలం నుండి తంబళ్లపల్లె కు ద్విచక్ర వాహనంలో వస్తుండగా పరసతోపు పంచాయితీ చెవిటివారిపల్లె వద్ద వరిగడ్డితో తంబళ్లపల్లెకు వస్తున్న ట్రాక్టర్ ఢీకొనగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడి రాము కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రాముకు చికిత్స నిమిత్తం తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే రాము మృతి చెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# త్యాగధనుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

– బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతనసోమవారంఅమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలించే కాలంలోనే ఆంధ్ర ప్రాంతము మద్రాస్ ప్రెసిడెంట్లు ఒక భాగంగా పాలన చేయబడుతూ ఉండేదని,స్వాతంత్ర పోరాటంలో అనేకమంది సమరయోధులు దేశ స్వాతంత్రం కోసమే కాకుండా రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం ప్రారంభించారు.అందులో ముఖ్యంగా స్వాతంత్ర సమరయోధుడయిన గాంధీ శిష్యుడైన పొట్టి శ్రీరాములు 19 అక్టోబర్ 1952లో ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, చివరకు 15 డిసెంబర్ 1952లో పరమపదించడం జరిగిందన్నారు.ఆయన త్యాగంతో 1953లో అక్టోబర్ 1వ తారీఖున 11 జిల్లాలతో ఆంధ్రరాష్ట్ర ఏర్పాటును స్వతంత్ర భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఇందులో భాగంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పోరాడిన సమరయోధులపై వ్యాసరచన,వక్తృత్వ క్విజ్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రిన్సిపాల్ చేతులు మీదుగా అందజేశారు.అధ్యాపకులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ,మాతృభాష పట్ల ప్రేమ గౌరవం ఉం



డాలని మాతృభాష ద్వారా విద్యాబోధన కొనసాగించాలని వేదిక ద్వారా ప్రభుత్వానికి విజ్ఞాపన అందించారు.అమరజీవిపైఅనేకమంది అనర్గళంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడుతాళంబేడుసాయిశంకర్ రెడ్డి,ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి,ఇతర అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపండి



– సంబేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలియజేశారు మంగళవారం సంబేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణను పరిశీలించిన చేపట్టారు ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను కాపాడటానికి పలు ఆదేశాలు జారీ చేశారు.పోలీస్ అధికారులు ప్రతి రోజు గ్రామాల సందర్శనను విధిగా పాటించాలని. రాత్రి బీట్‌లో మండలం అంతా కవర్ అయ్యేలా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్, పేకాట, కోడిపందాలు, మైనర్ డ్రైవింగ్ వంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను తక్షణమే పరిశీలించి, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం చేయాలన్నారు.మహిళా పోలీసులతో కలిసి మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలు వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ. శక్తి యాప్‌ను ప్రోత్సహించాలి నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల అమరికపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతి పోలీస్ అధికారి ప్రజల భద్రత పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సిబ్బందితో ముఖాముఖిగామాట్లాడినఎస్పీ .. విధులు సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం, పిల్లల భవిష్యత్తు పై కూడా శ్రద్ధ వహించాలన్నారు. సిబ్బందిలో ఆత్మ విశ్వాసం పెంచుతూ.. విధి నిర్వహణలో సమర్థవంతంగా పని చేసే వారికి రివార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ. రవి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అబ్బా చలి చలి

▪ రహదారులన్నీ కప్పేసిన పొగ మంచు ▪ ఘాట్ రోడ్‌లో నడిపే డ్రైవర్లు జర జాగ్రత్త



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** అబ్బా చలి చలి అంటూ పండు ముసలి వాళ్లు గొంగళి కప్పుకొని ఒకవైపు వనికి పోతున్నారు .బయటికి రావాలంటే పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు. 10 గంటల వరకు బయటికి రాలేని పరిస్థితి ఇలా ఉంటే వర్షాలు ఆగిపోయినప్పటి నుండి చిట్వేలి మండల వ్యాప్తంగా మంచు పొగ ఊరును రహదారులను కమ్మేసింది. ముఖ్యంగా ప్రధాన రహదారులు ఘాట్ రోడ్లో మంచు కప్పి వేయడంతో దారులు కనపడక తెల్లవారుజామున నుండి ఉదయం 9 గంటల వరకు మంచు పొగతో దారులు కనపడక వాహనదారుల ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ఈ నేపథ్యంలో రైతులు కూడా తెల్లవారుజామున లేసి పొలాలకు వెళ్లేవారు. మంచు పొగ కారణంగా ఒకవైపు అరకు తలపించేలా మంచు పొగ కురుస్తుంటే మంచు పొగకు తడుస్తూ చలికి వణుకుతూ రైతు వ్యవసాయానికి ఉదయాన్నే వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. మంచు పొగ కారణంగా వాహనదారులు వాహనాలు నెమ్మదిగా వెళ్లాలని ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని పలువురు సూచిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ బస్సులు తోలే డ్రైవర్లకు తగిన సూచనలు అందించి మంచు పొగ కారణంగా ప్రమాదాలు జరగకుండా గట్టి ఏర్పాట్లు చేయాలని చిట్వేలి మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆధార్ సెంటర్‌లను సద్వినియోగం చేసుకోండి

ఎంపిడిఓ ప్రసాద్

**నందలూరు మేజర్‌న్యూస్:** మండలాల్లో ప్రజలు , విద్యార్థులు ఆధార్ కార్డుల నందు ఏవైనా మార్పులు ఉంటే ఈ నెల 16 వ తేది నుండి 20 వ తేది వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందలూరు నందు మరియు 22 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల ఎర్ర చెరువు పల్లి నందు ఆధార్ కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉన్న కేంద్రం 9071008298 నెంబర్ ను సంప్రదించగలరు అని, అలాగే యెర్రచెరువు పల్లి కేంద్రం నకు 7801021066 నెంబరు ను సంప్రదించ గలరు అని తెలియజేశారు.

## ఆటో డ్రైవర్లకు రామాపురం ఎస్ఐ కౌన్సిలింగ్



**రామాపురం, మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురంలో జరిగినటువంటి ఆటో డ్రైవర్ల కౌన్సిలింగ్. జరిగినదిఈ కార్యక్రమంలో రామాపురం ఎస్సై. శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా ఆటో వారు ఎక్కువ మంది ప్యాసింజర్లను ఎక్కించుకొని ప్రజలను ఇబ్బందులు గురి చేయడంగానిఆటోలకు. రికార్డ్స్ లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ లు పరిశీలించడం జరిగినది. ఆటోపై పీసీ నెంబర్లు లేనివారు తక్షణమే పోలీస్ స్టేషన్కు వచ్చి పిసి నెంబర్లుతీసుకోవాల్సిన తగు సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో రామాపురం ఎస్ఐ. శివకుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంగా రాజంపేటను చేయాలని విద్యార్థులు ర్యాలీ




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట జిల్లా సాధన సమితి మద్దతు తెలియజేస్తూ మంగళ వారంపర్వేట్‌పాఠశాలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రజలు స్వచ్ఛందంగా భాగ స్వామ్యమై విద్యార్థులు నూనె వారిపల్లె రోడ్డు నుంచి ఆర్‌అండ్ బి బంగ్లా దగ్గర నుంచి కోలాటం ఆడుతూ వినుత రీతుల్లో అన్నమయ్య సంకీర్తనలతో వుయ్ వాంట్ జస్టిస్ అంటూ, రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని మానవహారంగా పాత బస్టాండ్‌లో రిలే దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలియ జేయడానికి భారీ ఎత్తున వెయ్యిమందివిద్యార్థులతో నిరసన తెలియజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీకి షిరిడి రెయిన్బో స్కూల్ యాజమాన్యం, ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యం జేఏసీ సభ్యులు పూల భాస్కర్, అబ్బురి ప్రభాకర్ నాయుడు,డిఎస్‌రావు, నీలి ఈశ్వరయ్య, రాజశేఖర్ నాయక్,చల్లా సుధాకర్, మహదేవయ్య తదితరులు కూటమి నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. జేఏసీ తెలియజేయడంజరిగిందిజిల్లా కేంద్రం చేసేంత వరకు విన్ను తరీతిలో రాష్ట్ర ప్రభుత్వానికి మా యొక్క నిరసనను దినదినం ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ముందుకు వెళ్తామని చెప్పి తెలియజేశారు .

## నూతన ఎమ్మార్వో కార్యాలయ నిర్మాణానికి కృషి...

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయం ఏడాదిగా శిథిలావస్థకు చేరుకుంది.ఈవిషయమైవార్తదినపత్రికలలో తాసిల్దార్ కార్యాలయానికి గ్రహణం వీడేనా కథనంపై మంగళవారం స్థానిక టిడిపి నేతలు పీకేఎంయుడిఎ చైర్మన్ సురేష్‌బాబుదృష్టికితీసుకెళ్లారు.ఆయన వెంటనే పురాతనకార్యాలయాన్నిస్వయంగా సందర్శించి కార్యాలయం దుస్థితిపై స్పందించి నూతన కార్యాలయం నిర్మాణానికి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక నేతలు శివపురం రోడ్డు, పార్టీకార్యాలయంనిర్మాణానికి స్థలం,పెండింగ్‌లోని సచివాలయాల నిర్మాణాలు, ఇంకా పలుసమస్యలుఆయనదృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి పరిష్కారహామీ ఇచ్చారు. ఆయన హామీతో టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

